## క్లుప్తంగా

### ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మూడు అర్జీలు



మాచర్ల రూరల్: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తహసీల్దార్ బి.కిరణ్ కుమార్‌కు 3 అర్జీలు అందినట్లు ఆయన తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తన పూర్వీకులు సాగు చేసుకుంటున్న భూమికి పట్టా మంజూరు చేయాలని జీఎస్ఎన్ రావు, వితంతువులు, నూతన పింఛన్‌లు మంజూరు చేయాలని మరియమ్మ, సుజాత, నివేశన స్థలాలు అందించాలని మరో అర్జీ అందినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డీటీ బత్తుల వాణి, ఆర్ఐ అనిల్‌కుమార్, వీఆర్వోలు ఆరుముళ్ళ నాగేశ్వరరావు, విజయలక్ష్మి తదితరులున్నారు.

### ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా రామారావు



కారెంపూడి: ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కారెంపూడికి చెందిన భవిరిశెట్టి రామారావు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు సోమవారం నియామక పత్రం అందింది. ఈ నెల 19న మంగళగిరిలో ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. స్థానిక ప్రసన్నాంజనేయస్వామి దేవాలయ అన్న ప్రసాద కమిటీ వ్యవస్థాపకునిగా వేలాది మందికి ప్రతి శనివారం దాతల సహాయ సహకారాలతో చాలా కాలంగా అన్నదానం చేస్తున్నందుకుగాను ఆయన సేవలను గుర్తించి ఈ నియామకం చేసినట్లు ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు పేర్కొన్నారు. తనకు పదవి అప్పగించడం పట్ల మరింత సేవ దృక్పథంతో మరిన్ని సేవ కార్యక్రమాలు చేసి ఆర్యవైశ్య మహాసభకు పేరు తీసుకువస్తానని రామారావు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

### చెత్త నుంచి సంపద తయారీపై శిక్షణ



కారెంపూడి: ఘన, ద్రవ వ్యర్థాల సేకరణ వాటిని సంపదగా మార్చడంపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగింది. ఆసిస్ట్, ఐటీసీ సంస్థల సంయుక్త నిర్వహణలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చారు. ఎంపీడీవో జి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలను స్థాపించడం జరిగిందని, ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తలను విడివిడిగా సేకరించి దానిని ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌లకు తరలించి కంపోస్టు ఎరువును తయారు చేయాలని, దానికి క్షేత్ర స్థాయి ఉద్యోగులు తగిన కృషి చేయాలని కోరారు. ప్రతి ఇంటిని ఈ దిశగా చైతన్యవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ఆసిస్ట్, ఐటీసీ సంస్థల ప్రతినిధులు మాట్లాడారు.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

రెంటచింతల: మండల కేంద్రమైన రెంటచింతలలో ని మాచర్ల–గుంటూరు ప్రధాన రహదారిపై సోమ వారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మాచర్ల నుంచి గుంటూరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు రోడ్డుపై నడిచి వెళ్తున్న కొమ్ము పోలును ఢీ కొట్టింది. దీంతో పోలురోడ్డుపై పడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రుణ్ని స్థానిక ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు.

# నకిలీ మద్యంపై సీబీఐ విచారణ చేయాలి

- పట్టణంలో నిరసన ర్యాలీ
- ఎక్సైజ్ పోలీసు స్టేషన్ ముందు ధర్నా, వినతిపత్రం అందజేత

మాచర్ల: రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విచ్చలవిడిగా నకిలీ మద్యం తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసి లక్షలాది మంది ప్రాణాలతో చెలగాటమాడుతుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ విభాగ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ జలీల్ అన్నారు. నకిలీ మద్యంపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మాచర్లలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం సాయంత్రం పార్టీ కార్యాలయం నుంచి భారీ ర్యాలీ జరిపి నకిలీ మద్యాన్ని ప్రోత్సహిస్తున్న కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ పీడబ్ల్యూడీ కాలనీలోని ఎక్సైజ్ స్టేషన్ ముందు ధర్నా, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ విభాగ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ జలీల్ మాట్లాడుతూ రాష్ట్రంలో నకిలీ



మాచర్ల ఎక్సైజ్ స్టేషన్ ముందు నిరసన వ్యక్తం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మద్యం ఏరులై పారటం వలన వందలాది మంది మృతి చెందారన్నారు. టీడీపీ వాళ్లే రాష్ట్రంలో అక్రమ మద్యాన్ని తయారు చేసి విక్రయిస్తుంటే ఈ వ్యవహారాన్ని పక్కదారి పట్టించేందుకు సీఎం చంద్రబాబు సిట్ పేరుతో కేసును తన పరిధిలో ఉంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, సీబీఐ విచారణకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. జిల్లా నాయకులు, మాజీ జెడ్పీటీసీ బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, నియోజకవర్గ బీసీ విభాగ అధ్యక్షుడు బూడిద శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు మాచర్ల సుందరరావులు మాట్లాడుతూ నకిలీ మద్యం అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలంటూ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు పోలా శ్రీనివాసరావు, కౌన్సిలర్లు మందా సంతోష్, వేల్పుల గురవయ్య, జిల్లా మహిళా నాయకురాలు అనంతరావమ్మ, పట్టణ నాయకురాలు ధనలక్ష్మి, జిల్లా యూత్ నాయకుడు దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర యూత్ నాయకుడు నవులూరి చెన్నారెడ్డి, మండల కన్వీనర్ కొండా శివలింగం, సర్పంచ్ ఓరుగంటి జయప్రకాష్‌రెడ్డి, నాయకులు మల్లెల శ్రీనివాసనాయుడు, గొబ్బూరి అద్దయ్య, పవన్, కందుకూరి మధు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ మద్యంతో ప్రాణాలు పోతున్నాయి

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ కొమ్మినేని వెంకటేశ్వర్లు

గురజాల: చంద్రబాబునాయుడు హయాంలో నకిలీ మద్యం వలన ఎంతో మంది పేదల ప్రాణాలు పోతున్నాయని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ), వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షుడు సిద్దాడపు గాంధీలు అన్నారు. స్థానిక ఎక్సైజ్ ఎన్‌ఫోర్సుమెంట్ కార్యాలయం వద్ద సోమవారం నకిలీ మద్యానికి వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సూచనల మేరకు నిర



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ కొమ్మినేని

సన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కుటీర పరిశ్రమ లాగా నారా వారి నకిలీ మద్యంతో ప్రజలు ప్రాణాలు పోతున్నాయన్నారు. నకిలీ మద్యంపై వెంటనే సీబీఐ దర్యాప్తు చేపట్టాలని, నకిలీ మద్యం తాగి మృతి చెందిన కుటుంబాలకు పారితోషకం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో ప్రజాపాలన కరువైందన్నారు. దోచుకో... దాచుకో... అన్న చందంగా పాలన కొనసాగుతుందన్నారు. పర్మిట్ రూములను వెంటనే రద్దు చేయాలని, నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. అనంతరం ఎస్ఐకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వి.అమరారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఎం.ప్రకాశ్‌రెడ్డి, వేముల చలమయ్య, కందుల జాను, కోట కృష్ణ, జాకీర్ హుస్సేన్, కర్రా చినకోటేశ్వరరావు, కొమ్మినేని రవిశంకర్, కర్రా గిరిబాబు, పరిమి బాబు తదితరులున్నారు.

## నకిలీ మద్యంపై సిట్ వద్దు... సీబీఐ ముద్దు

వైఎస్సార్‌సీపీ నాయకుల డిమాండ్

పిడుగురాళ్ల: రాష్ట్రంలో నకిలీ మద్యంపై విచారణను ప్రభుత్వం సిట్‌కు అప్పగించడం సరికాదని, అది ప్రభుత్వ జేబులో సంస్థ అని వెంటనే సీబీఐకి అప్పజెప్పాలని వైఎస్సార్‌సీపీ నాయకులు డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు, గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని జానపాడు రోడ్డులో ఉన్న ఎక్సైజ్ శాఖ కార్యాలయంలోని సిబ్బంది ఆంజనేయలుకు వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం వినతిపత్రాన్ని అందించారు. వైఎస్సార్‌సీపీ గురజాల నియోజకవర్గ ముస్లిం మైనార్టీ కన్వీనర్ షేక్ జైలాబ్దిన్, పట్టణ, మండల కన్వీనర్లు మాదాల కిరణ్‌కుమార్, చింతా సుబ్బారెడ్డి, దాదినబోయిన ఏడుకొండలు మాట్లాడుతూ రాష్ట్రంలో కల్తీ మద్యాన్ని కుటమి నాయకులు కుటీర పరిశ్రమలా తయరు చేసి ప్రజల ప్రాణాలకు ముప్పు తెచ్చారని, ఇప్పటికే 10కిపైగా నకిలీ మద్యం డంపులు దొరికినా ప్రభుత్వం చోద్యం చూస్తుందని అన్నారు. గత వైఎస్సార్‌సీపీ హయాంలో ప్రభుత్వం మద్యం షాపులు నిర్వహిస్తే ఇదే చంద్రబాబు అబద్ధపు ప్రచారాలు నిర్వహించి ప్రజలను తప్పుదోవ పట్టించారని, చంద్రబాబు ప్రభుత్వంలో నకిలీ మద్యం డంపులు దొరికినప్పటికీ చర్యలు శూన్యం అన్నారు. కుటమి ప్రభుత్వ నకిలీ మద్యం దాహానికి అమాయక ప్రజలు బలవుతున్నారన్నారు. కల్తీ మద్యం, పర్మిట్ రూములు, బెల్ట్ షాపులు వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నకిలీ మద్యంపై సిట్ విచారణ వద్దు, సీబీఐ విచారణ చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల మాజీ కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ అల్లు పిచ్చిరెడ్డి, జూలకంటి శ్రీనివాసరావు, సయ్యద్ జబ్బీర్, శెట్టుపల్లి పూర్ణ, కాలే మాణిక్యరావు, కత్తెరపు వాసుదేవ రెడ్డి, షేక్ కరిముల్లా, కాంద్రగుంట శ్రీను, షేక్ సైదావలి, ఇర్లా గురుస్వామి, షేక్ దరియావలి, కందులూరి శివయ్య, షేక్ జానిబాబు, జక్కుల అప్పారావు, చింతల జానకిరామయ్య, మైలా వెంకటరెడ్డి, అంబటి గోపి, దేవళ్ల నాగరాజు, సకినాల పేరయ్య, అనంతరెడ్డి, ఆవులయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పిడుగురాళ్ల ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పిడుగురాళ్ల ఎక్సైజ్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు

## కల్తీ మద్యం మరణాలకు కూటమి ప్రభుత్వానిదే బాధ్యత



దాచేపల్లి 11వ వార్డులో కోటి సంతకాల సేకరణలో వైఎస్సార్‌సీపీ నాయకులు



దాచేపల్లి మండలం కొత్తూరు గ్రామంలో సంతకాలు చేస్తున్న స్థానికులు

దాచేపల్లి: కల్తీ మద్యం మరణాలకు కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని 11వ వార్డు, మండలంలోని సారంగపల్లి అగ్రహారం, కొత్తూరు గ్రామాలలో కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కల్తీ మద్యాన్ని అమ్ముతూ ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటుందని మండిపడ్డారు. కల్తీ మద్యంతో మృతి చెందిన బాధిత కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎంపీపీ కందుల జాను మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పరిపాలనలో పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, వైస్ చైర్మన్లు కొమరబత్తిన విజయ్‌కుమార్, షేక్ ఖాదర్ బాషా, పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభాని, అధికార ప్రతినిధి షేక్ జాకీర్ హుస్సేన్, మాజీ సర్పంచ్ మందపాటి రమేష్ రెడ్డి, సర్పంచ్ శానం అంకిరెడ్డి, బొడ్డు నరసింహారావు, కౌన్సిలర్ నాగుబండి గురువులు, నాయకులు కోలా జంపాలరెడ్డి, ధర్మవరపు కొండలు, గరిణే పుల్లారావు, శ్రీనునాయక్, పరిమి బాబు, జక్కా అశోక్, గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.



రచ్చబండ కార్యక్రమంలో సంతకాలు చేస్తున్న గ్రామస్తులు

**కోటి సంతకాల సేకరణకు అనూహ్య స్పందన**

పిడుగురాళ్లరూరల్: మెడికల్ కాలేజీ, వైద్యశాలలను ప్రైవేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన పేద, బడుగు, బలహీన వర్గాలకు తీవ్ర నష్టం జరుగుతుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చింతా సుబ్బారెడ్డి, గురజాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చల్లా పిచ్చిరెడ్డి అన్నారు. మండలంలోని జానపాడు గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద, మధ్య తరగతి వారి డాక్టర్ కావాలనే ఆశలు అడియాశలుగా మిగిలిపోతాయని, పేద ప్రజలకు ఉచిత వైద్యం అందకుండా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఆ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు. కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపే దిశగా కోటి సంతకాల సేకరణలో ప్రతి ఒక్కరు పాల్గొంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సాతులూరి బాబు, మాజీ ఎంపీపీ గండికోట కోటేశ్వరరావు, గ్రామ కన్వీనర్ సాంబయ్య, మాజీ ఎంపీపీ అల్లు పిచ్చిరెడ్డి, కోటయ్య, సైదులు, సైదా, వైఎస్సార్‌సీపీ నాయకులు దాదినబోయిన ఏడుకొండలు, ఆదాం సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాలలో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం

ఎంపీడీవో శ్రీనివాసరావు

రెంటచింతల: మండలంలోని ప్రతి గ్రామం పచ్చదనం పరిశుభ్రతతో ఉండాలనే లక్ష్యంతో స్థానిక అధికారులు సమష్టిగా అంకిత భావంతో పనిచేయాలని ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాసరావు కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన క్లీన్ అండ్ గ్రీన్ ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో పరిశుభ్రత వలన కలిగే ప్రయోజనాలను పల్లె ప్రజలకు క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహిస్తున్న అధికారులు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, రాజేష్, శివకుమారి, వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్‌లు, కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే యూటీఎఫ్ ధ్యేయం

మాచవరం: ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ యూటీఎఫ్ ధ్యేయమని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ జమాల్ అన్నారు. మాచవరం యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలో నూతనంగా 2025 డీఎస్సీ ద్వారా నియామకం పొందిన ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్లు, 2025 యూటీఎఫ్ డైరీలు, అటెస్టేషన్ ఫార్ములాలు అందించి, నూతన ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షుడు కాపు నర్సింహారావు, మహిళా సహాధ్యక్షులు కె.శారదాదేవి, సీనియర్ మహిళా నాయకులు వి.వేంకటేశ్వరమ్మ, ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమశ్రీ, వరప్రసాద్, శివకుమారి పాల్గొన్నారు.

### జాతీయ పురస్కార గ్రహీత విజయ్‌కు సత్కారం

మాచర్ల: సీనియర్ పాత్రికేయుడు పగిడిపల్లి విజయ్ పత్రికారంగంలో ఎన్నో సంవత్సరాలుగా చేస్తున్న సేవలను గుర్తించి ఇటీవల శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్ బిర్లా మందిర్‌లో జాతీయ పురస్కారం ప్రదానం చేయటం అభినందనీయమని మాచర్ల మాల మహానాడు అధ్యక్షుడు దొడ్డా చంద్రశేఖర్ అన్నారు. సోమవారం పట్టణంలో విజయ్‌ను మాల మహానాడు నియోజకవర్గ ఉద్యోగుల సంఘం, కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన సేవలను కొనియాడారు. సంఘ పెద్దలు బి.వెంకట్రావు, దార్ల వేణు, చింతమల్ల అడవిరాముడు, అంజి, శ్రీనివాసరావు, నరేష్, వెంకటేష్, కొమ్ము విజయ్, దాసరి ముక్కంటి, సవరయ్య, రఘు, ప్రసాద్, వేముల ధనలక్ష్మిల ఆధ్వర్యంలో సత్కరించి అభినందించారు.

## తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి తులసీరావు



ఆర్టీసీ డిపో వద్ద నిరసన తెలియజేస్తున్న కార్మికులు, సీఐటీయూ నాయకులు

పిడుగురాళ్ల: తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఏపీ ఆర్టీసీ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వి.తులసీరావు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆర్టీసీ డిపో వద్ద సోమవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడుగురాళ్ల ఆర్టీసీ డిపోలో వాషింగ్ సెక్షన్‌లో పని చేస్తున్న అక్రమంగా తొలగించిన ఏడుగురు కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ ఆర్టీసీ డిపో ఎదురుగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారికి రావాల్సిన వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ మేనేజర్‌తో చర్చలు జరిపారు. కాంట్రాక్టర్ సెప్టెంబర్ 17వ తేదీన లెటర్ రాసి ఇచ్చినప్పటికీ, మేనేజర్ కాంట్రాక్టర్ వస్తేనే విధుల్లోకి తీసుకుంటామని సాకులు చెబుతున్నారని అన్నారు. డిపో మేనేజర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, ఏదైనా ఉంటే కాంట్రాక్టర్‌తో మాట్లాడుకోమని చెప్పటం విడ్డూరంగా ఉందని తెలిపారు. ఒక్కొక్క కార్మికుడికి నెలకు రూ.12,382 రావాల్సి ఉండగా కేవలం రూ.9 వేలు మాత్రమే ఇస్తున్నారని, కార్మికుల పీఎఫ్, ఈఎస్ఐతో పాటు వీక్లీ హాలిడేస్ డబ్బులు కూడా కాజేస్తున్నారని విమర్శించారు. కార్మికుల డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయని ఆయన ప్రశ్నించారు. దీనిపై డిపో మేనేజర్ వెంటనే జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి చర్చలు జరిపి వేతన బకాయిలు చెల్లించి, కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, లేని పక్షంలో దశల వారీగా ఆందోళన చేపడతామని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి తెలగపల్లి శ్రీనివాసరావు, కార్మికులు ఎల్.మరియమ్మ, జి.మాణిక్యం, డి.ఉమ, ఎం.మరియమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశాలలు, కళాశాలల ప్రైవేటీకరణ వద్దు



పిడుగురాళ్ల ఇందిరమ్మ కాలనీలో వైఎస్సార్ విగ్రహం వద్ద కోటి సంతకాల సేకరణలో వైఎస్సార్‌సీపీ నాయకులు



స్వచ్ఛందంగా సంతకాలు చేస్తున్న స్థానికులు

పిడుగురాళ్ల: ప్రభుత్వ వైద్యశాల, కళాశాలల ప్రైవేటీకరణ వద్దు అని వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. పట్టణంలోని 32, 12, 14 వార్డులలో కోటి సంతకాల కార్యక్రమం సోమవారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సూచన మేరకు వైద్య కళాశాలలు, వైద్యశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి వార్డులో వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వద్దు అని, స్థానిక ప్రజలు సంతకాలు చేశారు. ఇందిరమ్మ కాలనీలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మాదాల కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షులు కందులూరి శివయ్య, గుర్రం అప్పిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగేశ్వరరావు, కాంద్రగుంట శ్రీనివాసరావు, కొక్కెర శ్రీను, కాంద్రగుంట కన్నయ్య, షేక్ దరియావలి, మందా సుధీర్‌బాబు, షేక్ యాసిన్, వెంకట్రామిరెడ్డి, చింతల జానకిరామయ్య, గోగుల వెంకటేశ్వర్లు, ఇర్లా గురుస్వామి, తమ్మిశెట్టి దుర్గారావు, దేవళ్ల మల్లేశ్వరరావు, తురకా సత్యరాజు, బి.నాగేశ్వరరావు, వి.లక్ష్మణరావు, వెంకట్, వై.సుబ్బారావు, రామయ్య, కొంగణి రమణా యాదవ్, పులి వెంకట బాలకాశీ, కొంగని ప్రసాద్, బోయిన శ్రీనివాస్, తన్నీరు బాలు, షేక్ నాగుల్ మీరా, వేల్పుల మరియదాసు, లక్ష్మణ్, మనోహర్ పలు వార్డుల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పురుగు మందులు, ఎరువులపై జీఎస్టీ పూర్తిగా రద్దు చేయాలి

సామాజిక కార్యకర్త ముత్యం బాలగంగాధర్‌రెడ్డి

పిడుగురాళ్ల: రైతు లేనిదే రాజ్యం లేదంటూ రైతులు కొంటున్న పురుగు మందులపై 18 శాతం, ఎరువులు, బయో మందులు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, వ్యవసాయ రంగ ఉత్పత్తులు, పరికరాలు, ట్రాక్టర్లు, ట్రాక్టర్ టైర్లు, విడి భాగాలపై 5 శాతం జీఎస్టీని రైతుల నుంచి వసూలు చేయటం సరికాదని సామాజిక కార్యకర్త ముత్యం బాలగంగాధర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్ అండ్ బీ బంగ్లా వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ఆయన జీఎస్టీ పూర్తిగా రద్దు చేయాలని కోరుతూ సోమవారం రిలే నిరాహార దీక్ష నిర్వహించారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది

రెంటచింతల: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని ఎంఈవో–1 జేసుదాసు అన్నారు. స్థానిక అంబేద్కర్ కాలనీలోని ఎంపీపీఎస్‌లో సోమవారం డీఎస్సీ 2025 ద్వారా రెంటచింతల మండలంలో ఎంపికైన స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లేళ్ల శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన చిరు సత్కారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో–2 వై.శివనాగేశ్వరరావు, హెచ్‌ఎం కత్తి రవి, ఉపాధ్యాయులు పాల్గొంటారన్నారు.

దుర్గి: నూతనంగా ఉపాధ్యాయ బాధ్యతలు తీసుకున్న ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి కృషి చేయాలని మండల ప్రధాన కార్యదర్శి కటకం అపర్ణ అన్నారు. సోమవారం స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో జరిగిన నూతన ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. దుర్గి మండల ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జీసీహెచ్ అనంతరామయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎర్రం కొండలు, మండల ప్రధాన కార్యదర్శి కనకం అపర్ణ, మండల ఆర్థిక కార్యదర్శి భూసాని శ్రీనివాసరావు, పలువురు నూతన ఉపాధ్యాయులకు డాక్యుమెంట్స్‌ను అందజేశారు.



మాట్లాడుతున్న ఎంఈవో ఎండీ ఖాసిం



నూతన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈవో–1 జేసుదాసు, ఎంఈవో–2 శివనాగేశ్వరరావు, లేళ్ల శ్రీనివాసరావు

వెల్దుర్తి: నూతనంగా ఉపాధ్యాయ బాధ్యతలు తీసుకున్న ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఎంఈవో ఎండీ ఖాసిం అన్నారు. సోమవారం స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో జరిగిన నూతన ఉపాధ్యాయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు కష్టపడి పనిచేసి మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.

రెంటచింతల: 2025 మెగా డీఎస్సీ ద్వారా ఎంపికై నూతనంగా ఉపాధ్యాయ బాధ్యతలను చేపట్టిన ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేయాలని ఎంఈవో–2 వై.శివనాగేశ్వరరావు కోరారు. సోమవారం సాయంత్రం స్థానిక సెయింట్‌జోసఫ్స్ ఉన్నత పాఠశాల ఆడి



నూతన ఉపాధ్యాయులతో ఉపాధ్యాయ సంఘాల నాయకులు




నూతన ఉపాధ్యాయులకు డాక్యుమెంట్స్ అందిస్తున్న ఎస్టీయూ దుర్గి శాఖ

టోరియంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో సర్వీస్ నిబంధనలపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం 37 మంది ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్‌లను అందజేశారు. కార్యక్రమంలో సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ రెవ.ఫాదర్ గోవింద్ బాలస్వామి, హెచ్‌ఎంలు దుర్గాప్రసాద్, నాగభారతి, సింహాద్రి మోహన్, కె.పాపయ్య, బుజ్జిబాబు, రవి, ప్రసాద్, నాసరయ్య, యూటీఎఫ్ నేతలు పాల్గొన్నారు.

మాచర్ల రూరల్: విద్యాపరంగా వెనుకబాటుతనం ఎదుర్కొంటున్న పల్నాడు ప్రాంతంలో డీఎస్సీలో ఉద్యోగ అర్హత సాధించి ఉపాధ్యాయులుగా నియమితులైన వారు విద్యాభివృద్ధికి కృషి చేసి ప్రగతి పథంలో నడిచేలా చూడాలని యూటీఎఫ్, ఎస్టీయూ, ఏపీటీఎఫ్ నాయకులు కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరిస్తున్న వారికి బ్యాగులు, బుక్స్ పంపిణీ చేసి వారు మాట్లాడారు.

ఎంఈవో అల్లి సురేష్ మాట్లాడుతూ మాచర్ల మండలంలో ఎంపీపీ స్కూల్‌లో 23, జెడ్పీహెచ్ఎస్‌లో 15, ట్రైబల్‌లో 20 మంది నూతన ఉపాధ్యాయులు

### వడ్డెర రాజుల నూతన కమిటీ ఎన్నిక



పిడుగురాళ్ల: పట్టణంలోని వడ్డెర రాజుల కమిటీ కార్యాలయంలో సోమవారం పిడుగురాళ్ల పట్టణ వడ్డెర రాజుల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఇర్లా గురుస్వామి, అధ్యక్షుడిగా కందులూరి శివయ్య, ఉపాధ్యక్షుడిగా ఓర్సు దుర్గారావు, సెక్రటరీగా తురకాల సత్యరాజు, కుంచపు గోవిందరాజు, జాయింట్ సెక్రటరీలుగా దేవళ్ల మల్లేశ్వరరావు, గోగుల లక్ష్మయ్య, ట్రెజరర్‌గా ఓర్సు బ్రహ్మం, కమిటీ సభ్యులుగా మల్లెల నాగరాజు, ఇర్లా నాగేశ్వరరావు, వేముల కిరణ్, కుంచపు వెంకట్, తమ్మిశెట్టి దుర్గారావు, ఓర్సు మహేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓర్సు దుర్గాప్రసాద్, కుంచపు వీరకుమార్, చల్లా తిరపతయ్య, గోగుల వెంకటేశ్వర్లు, చల్లా ఏడుకొండలు, కె.వెంకటేశ్వర్లు, బండారు రాజు, కందులూరి వెంకటేశ్వరరావు, మనోహర్‌రావు, శ్రీనివాసరావు, బత్తుల వెంకటేశ్వర్లు, ఇర్లా శ్రీనివాసరావు, చల్లా రామయ్య, రమణయ్య, బత్తుల గంగరాజు, ఇర్లా శివ, బత్తుల వర్దన్, కుంచపు తిరుపతయ్య, కోటయ్య, బండారు మహేష్, ఎ.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.